తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
28 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :



## ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా
# చర్యలు తీసుకోవాలి

**ఎన్నికలను నిష్పక్షపాతంగా శాంతియుత వాతావరణంలో జరపాలి : జనరల్ పరిశీలకులు రవి**





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో జరపాలని జనరల్ పరిశీలకులు రవి అన్నారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహాతో కలిసి ఆయన గ్రామ పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓటర్లకు అవగాహన కల్పించి తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియలో పాలొనేలా చూడాలని అన్నారు. ఓటర్ స్లిప్స్ పంపిణిలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలపై వచ్చిన పిర్యాదులను క్షేత్ర స్థాయిలో నిజనిర్ధారణ చేసిన తర్వాతనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగులు ఎన్నికలలో అభ్యర్థులకు మద్దతు తెలిపిన, ప్రచారంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవటం జరుగుతుం దని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ మొదటి విడతలో సూర్యాపేట, ఆత్మకూరు (ఎస్),తుంగతుర్తి, తిరుమలగిరి, మద్దిరాల, నాగారం, నూతనకల్, జాజిరెడ్డిగూడెం మండలాలలోని 159 గ్రామ పంచాయతీలకు, 1442 వార్డులకు,రెండవ విడతలో చివ్వేంల, పెన్ పహాడ్, కోదాడ, మునగాల, అనంతగిరి, నడిగూడెం, మోతె, చిలుకూరు మండలాలలోని 181 గ్రామ పంచాయతీలకు, 1628 వార్డులకు, మిగతా 2లో



## శ్రీ ఆర్ ఆర్ హెూటల్ ను ప్రారంభించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి, నవంబర్ 27(జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలో శ్రీ ఆర్ ఆర్ హెూటల్ ను శాసనసభ్యులు కుంభమనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువత వ్యాపారం రంగం లో ముందుకు రావాలి కోరారు. ఈ కార్యక్రమం లో హెూటల్ యజమానులు నాగార్జున్ రెడ్డి, బాలరాజు, శ్రీశైలం, దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు,పట్టణ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆసరా పెన్షన్లలో ఎలాంటి తప్పులు జరగలేదు పోస్ట్ మాస్టర్ షేక్ జహంగీర్



**కొండమల్లేపల్లి, నవంబర్ 27 (జనంసాక్షి):** ఆసరా పెన్షన్ పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక సామాజిక భద్రతా పథకం. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, నేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఆసరా పెన్షన్లను క్రమం తప్పకుండా ప్రతినెల లబ్ధిదారులకు సక్రమంగా ఇస్తున్నానని పెన్షన్లలో ఎలాంటి అవినీతి జరగలేదని ఒకరిద్దరు వ్యక్తులు కావాలనే తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామ పోస్ట్ మాస్టర్ షేక్ జహంగీర్ అన్నారు. గురువారం తన పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో మిగతా 2లో

## ఇండియా ఫార్మా అవార్డు అందుకున్న సైంటిస్ట్ డాక్టర్ అనంతుల రవిశేఖర్



**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణానికి చెందిన ప్రముఖ సైంటిస్ట్, పారిశ్రామికవేత్త డాక్టర్ అనంతుల రవి శేఖర్ కు నేషనల్ ఇండియా ఫార్మా అవార్డు ఢిల్లీలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తగా తాను చేసిన అనేక ప్రయోగాత్మక సేవలకు ఫార్మా క్వాలిటీ ఎక్సలెన్స్ అవార్డ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ అవార్డు సూర్యాపేట వాసినైనా తనకు రావడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ అవార్డుతో మరెన్నో ప్రయోగాత్మకమైన పరిశోధనలు చేస్తానని అన్నారు. ఈ అవార్డు సిపిహెచ్ఐ ఆర్గనైజింగ్ వారు ఇచ్చారని తెలిపారు. సైంటిస్ట్ డాక్టర్ అనంతల రవిశంకర్ కు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు



## సెక్యులర్ భావాలు కలిగిన అభ్యర్థులకే సిపిఎం పార్టీ మద్దతు
### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి, మల్లు నాగార్జున రెడ్డి

**తుంగతుర్తి నవంబర్ 27 (జనంసాక్షి)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాదా నికి వ్యతిరేకంగా పనిచేసే సెక్యులర్ భావాలు కలిగిన వారికి సిపిఎం పార్టీ మద్దతు ఇస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు గురువారం తుంగతుర్తిలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ శాఖ ఉన్న గ్రామాల్లో పోటీ చేస్తుందని మిగతా చోట్ల మతతత్వానికి వ్యతిరేకంగా సెక్యులర్ భావాలు కలిగిన వ్యక్తులకు మద్దతిస్తుందని అన్నారు, ప్రజల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టు నాయకులను ప్రజాతంత్ర వాదులను మేధావులను నక్సలైట్ల పేర్లతో కాల్చిపడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, గడ్డం ఎల్లయ్య, బోనాల వెంకన్న, జోగులూరి దేవరాజు, మడిపల్లి యాదగిరి, ఉప్పుల సోమయ్య, జాజుగాల్ల ముత్తయ్య, నాగయ్య, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకతీతంగా అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేసిన మొహమ్మద్ అఖిల్



**భువనగిరి, నవంబర్ 27 (జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలో కుల మతాలకతీతంగా ముస్లిం సోదరుడు మొహమ్మద్ అఖిల్ అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. మహమ్మద్ అఖిల్ పెళ్లి రోజు మరియు అతని స్నేహితుడు గురునాథ్ స్వామి కుమార్తె సహస్ర జన్మదిన సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉండే అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేసే అవకాశం మాకు దక్కినందుకు మేమెంతో సంతోషిస్తున్నామని అన్నారు. పట్టణంలో హిందూ ముస్లిం అందరం కలిసి మెలిసి అన్నదమ్ములుగా ఉంటామని భగవద్గీత కురాన్ బైబిల్ అన్నింటి సారాంశం ఒక్కటేనని ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ మన పద్ధతులు మన సాంప్రదాయాలు భావితరాలకు అందించాలని అందరం కలిసి మెలిసి ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో అందరం కలిసి మెలిసి ఉండాలని ఆ భగవంతున్ని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వాములు గురు స్వామి పెండం శ్రీనివాస్, భాస్కర్ స్వామి,నాగరాజు స్వామి, మధు స్వామి,నవీన్ స్వామి,శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పటిష్ట పోలీస్ బందోబస్తు



సూర్యాపేట (జనంసాక్షి): సూర్యాపేట రూరల్ పరిధిలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా యర్కారం, బాలెంల, రామచంద్రపురం, పిన్నాయి పాలెం, కేసారం, ఇమాంపేట, ఎండ్లపల్లి గ్రామాల్లో సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ తెలిపారు.గురువారం నామినేషన్ల ప్రక్రియను సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలు నాయక్ తో కలిసి పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని, నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు.నామినేషన్ కేంద్ర అధికారి నిర్ణయాలను అమలు చేయాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాలలో ప్రజలతో మాట్లాడి ఎన్నికల నియమావళి గురించి అవగాహన కల్పించారు.



## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంజేపీ గురుకుల విద్యార్థులు ఎంపిక

**దేవరకొండ, నవంబర్ 27(జనంసాక్షి)**

ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడా మండలం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (బాలుర)కళాశాలలో ఈ నెల 28 నుండి 30 వరకు జరుగబోయే 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంజేపీటీబీసీఆర్ఎస్ ()కొల్ ముంతల్ పహడ్ చెందిన 8 విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ సాగర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.నల్లగొండ జిల్లా సాఫ్ట్ బాల్ ప్రధాన కార్యదర్శి ముల్క నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభని కనబరిచారని తెలిపారు.అనంతరం సాఫ్ట్ బాల్ కోచ్ దాసరి పృథ్వి రాజ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సంజీవయ్య, డిప్యూటీ వార్డెన్ ఎల్లప్ప,వ్యాయమ ఉపాధ్యాయులు నాగేంద్ర బాబు,రమేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉండాలి

### హ్యూమన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వరల్డ్ తైక్వాండో అకాడమీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్



**భువనగిరి, నవంబర్ 27 (జనంసాక్షి):** భువనగిరి పట్టణంలోని స్థానిక జంకానా గూడా చౌరస్తా నందు హ్యూమన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యం లో వరల్డ్ టైక్వాండో అకాడమీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా ఆత్మరక్షణలో భాగమైన తైక్వాండో క్రీడ నేర్చుకోవడం ద్వారా శారీరకంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉండవచ్చు, అలాగే సరైన ఆహారపు అలవాట్లను కూడా అలవాటుగా చేసుకోవాలని సూచించారు, అలాగే ఈ యొక్క క్రీడా నేటి సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మరియు అకాడమీ నిర్వాహకులు హ్యూమన్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ మరియు వరల్డ్ తై క్వాండో అకాడమీ తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అకాడమీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాస్టర్ గుర్రం కృష్ణ విద్యార్థులకు ఇయొక్క క్రీడా సర్టిఫికెట్స్ విద్య ఉద్యోగాలలో ఎంతగానో ఉపయోగపడతాయని మరియు తల్లిదండ్రులకు దిశనిర్దేశం చేస్తూ నేటి భవిష్యత్తు తరాలకు తైక్వాండో క్రీడ ఎంతో ఉపయోగపడుతుందని, క్రీడాకారులు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయికి ఇక్కడి నుంచి క్రీడాకారులు ఎదగాలని వారు కోరుకున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో మాస్టర్స్ ,తల్లిదండ్రులు, తైక్వాండో క్రీడాకారులు మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట పట్టణంలోని కొత్త మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎడిబుల్ బిస్కెట్ టీ కప్పుల తయారీ పరిశ్రమ కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటుకు వారి వంతు ప్రయత్నంగా టీ తాగండి కప్పు తినండి కాన్సెప్ట్‌తో క్రంచీకప్స్ యూనిట్ ను నెలకొల్పిన యాజమాన్యంను అభినందించారు. యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.కాస్త చదువు, ఇంకాస్త సృజనాత్మకత తోడైతే ఎలాంటి విజయాలైనా సాధించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎండి.ఫసియుద్దీన్,యుడీసీ ఖాసీం, ప్రొప్రైటర్లు ఎండీ.ఫజల్, ఎండీ.సలీమ్, గౌస్, రఫీ, నసీర్, సైదులు, వహీబ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు లేని భద్రాద్రి జిల్లాగా తీర్చిదిద్దుకుందాం

### జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజేందర్

**టేకులపల్లి, నవంబర్ 27 (జనంసాక్షి):**

బాల్యవివాహాలు లేని భద్రాద్రి జిల్లాగా తీర్చిదిద్దుకుందామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు.జిల్లాలో అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు. గురువారం జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల- పాల్వంచ నందు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వా మ్యంతో కూడుకున్న అంశమని, ప్రజలు,యువత, కౌమార బాలబాలికలు, అధికారులు ఇలా అందరి సమన్వయంతోటి సమిష్టి కృషితోటి ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్యవివాహాలను మనం భద్రాద్రి జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి,దాంట్లో ఉన్న కఠినధరమైన సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది.ఎవరైనా ఈ చట్టాన్ని అధిగమించి బాల్య వివాహాలు చేసినట్లయితే జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్,సాదిక్ పాషా మాట్లాడు తూ బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారమని,అనాదిగా కొనసాగుతున్నటువంటి ఈ అసాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ తుకారం రాథోడ్ చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని, ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయం గా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని, రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు.షీ టీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు సామాజిక మాధ్యమాలు చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు. పిల్లలు ఎక్కువగా లవ్ అండ్ అట్రాక్షన్ కి గురవుతున్నారని చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువు కోవాలని చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పాల్వంచ ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు మానసిక శారీరక ఇబ్బందులు మాతా శిశు మరణాలు రక్తహీనత సుఖ వ్యాధులు సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసి నటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాల, బాల్యవివాహాలు పై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం మెమొంటోలు అతిథులు అందరి చేతులమీదుగా అందించడం జరిగింది .అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, డైరెక్టర్ పోపూరి హరి ప్రసాద్ రావు, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న , పంచాయతీ సెక్రటరీ వంశీకృష్ణ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్సై లక్ష్మణ్, ఏఎస్ఐ నాగయ్య, 1098 కోఆర్డినేటర్ సందీప్ మరియు యూనిట్, ఉమెన్ హబ్ బాధ్యులు రూప , డీసీపీయూ యూనిట్, ఎయిడ్ సంస్థ సోషల్ మొబలైజర్స్ మోహన్, మాన్సింగ్, జ్యోతి, మౌనిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో క్యాన్సర్ హాస్పిటల్‌ను మంజూరు చేయాలి

## ○ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్



**టేకులపల్లి, నవంబర్ 27(జనంసాక్షి):** క్యాన్సర్ హాస్పిటల్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తక్షణమే ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సేవాలాల్ సేన భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల ప్రాణాల రక్షణ ప్రభుత్వ బాధ్యత అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అత్యాధునిక సేవలతో కూడిన ప్రత్యేక క్యాన్సర్ హాస్పిటల్‌ను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా కోల్‌బెల్ట్ ప్రాంతాలైన మణుగూరు, కొత్తగూడెం, కోయగూడెం,ఇల్లందు మండలాల్లో ఖనిజ తవ్వకాల వల్ల ఏర్పడుతున్న దుమ్ము, కాలుష్య గాలులు, కలుషిత నీరు, ఆహార పదార్థాల ద్వారా ప్రజలు పెద్ద ఎత్తున క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కోల్‌బెల్ట్ పరిసరాల్లో నివసిస్తున్న స్థానిక గిరిజనులు, కార్మికులు నిత్యం దుమ్ము%-%ధూళిలో పని చేస్తూ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు, వివిధ రకాల క్యాన్సర్లతో తీవ్రంగా నష్టపోతున్నా సరైన నిర్ధారణ కేంద్రాలు, ఆధునిక చికిత్సా సదుపాయాలు జిల్లాలో లేవని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కోల్‌బెల్ట్ ప్రాంతాలన్నీ పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలేనని, అక్కడ నివసించే గిరిజన ప్రజలు ఇప్పటికే రవాణా, వైద్యం, పరిశుభ్రత, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో క్యాన్సర్ లక్షణాలు బయటపడే సరికి చాలా మంది చివరి దశకు చేరుకుని ప్రాణాలు కోల్పోతున్నారని, వారికి తెలియకముందే క్యాన్సర్ మృత్యువు కుటుంబా లను కబళిస్తున్నదని,తమ ప్రాంతంలోనేపూర్తిస్థాయి క్యాన్సర్ హాస్పిటల్ లేకపోవడంతో పేద గిరిజనులు, కార్మికులు హైదరాబాద్, ఇతర దూర ప్రాంతాలకు వెళ్లలేక అర్ధాంతరంగా చికిత్స మానేసే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. డయాగ్నస్టిక్ పరీక్షలు, కీమోథెరపీ, రేడియేషన్, శస్త్రచికిత్స %-% ఇవన్నీ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా లేదా చౌకగా అందుబాటులోకి రావాల్సిన అత్యవసరం ఉందని డిమాండ్ చేశారు.కోల్‌బెల్ట్ ప్రాంతాల ద్వారా ప్రభుత్వం, కంపెనీలు వేల కోట్ల ఆదాయం సంపాదిస్తున్న సందర్భంలో, అక్కడ పనిచేసే కార్మికుల ఆరోగ్య పరిరక్షణపై కనీస శ్రద్ధ లేకపోవడం అన్యాయమని మండిపడ్డారు. కోల్‌బెల్ట్ ఏరియా ఉన్న అన్ని ఏజెన్సీ మండలాల్లో ఆరోగ్య శిబిరాలు, క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించి, గుర్తించిన రోగులందరికీ ఉచిత చికిత్స కల్పించేందు కు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ నేపథ్యంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (%ఐవీఖీ%) నిధులను నిజమైన ఉద్దేశ్యం మేరకు వినియోగించి,స్థానిక గిరిజన, గిరిజనేతరుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు,ఆరోగ్య కేంద్రాలు, మొబైల్ మెడికల్ యూనిట్లు ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. కోల్‌బెల్ట్ ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజన కుటుంబాలకు ఆరోగ్య బీమా కవరేజ్, ప్రమాద భత్యం, పింఛన్లు, పునరావాస ప్యాకేజీలు కూడా ప్రభుత్వం ప్రకటించాలని ఆయన హెచ్చరించారు."ఇప్పటికైనా ప్రభుత్వం గిరిజనుల ఆర్తనాదాన్ని వినాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో అత్యాధునిక క్యాన్సర్ హాస్పిటల్‌ను వెంటనే మంజూరు చేసి,నిర్మాణం ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలకు దిగుతాం" అని సేవాలాల్ సేన నాయకులు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా గిరిజన సంఘాలు, కార్మిక సంఘాలు, జన సంఘాలు కలిసి త్వరలోనే పెద్ద స్థాయి ఆందోళన కార్యక్రమాలు ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు రవి రాథోడ్, భూక్య శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్,జిల్లా అధికార ప్రతి నిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్య దర్శి జరపలా లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ముత్తగూడెం చెకపోస్ట్ ను విజిట్ చేసిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**పెనుబల్లి, నవంబర్27(జనంసాక్షి)**

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం చింతగూడెం బోర్డర్ ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ ను విజిట్ చేసిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ , స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సరిహద్దు గ్రామం ముత్తగూడెం లో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను బుధవారం సాయంత్రం సబ్ కలెక్టర్ విజిట్ చేశారు, కార్యక్రమంలో పెనుబల్లి మండల తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపిడిఓ అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాల పై ఆటపాటలతో అవగాహన

నేరేడుచర్ల( జనంసాక్షి )

మండలంలో సోమారం హైస్కూల్ లో మాదక ద్రవ్యాల గురించి పిల్లల్ని చైతన్య పరుస్తూ ఆట పాట ద్వారా బాదే నరసయ్య ప్రజా కళాకారుడు అవగహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రస్సు గంజాయి వలన జీవితం ఆగమైపోతుందని మనిషి సైకో లెక్క మారతాడని మతిస్థిమితం లేకుండా తిరుగుతాడని, మొక్కలు మనం పోషిస్తే అవి మరలా తిరిగి మనిషిని పోషిస్తాయని చదువుల,ఎదగటానికి అవకాశం అని దేశభక్తి కలిగి ఉండాలని తల్లిదండ్రులు మందులిః చ్చారని ఫెయిల్ న కొలువు రాలేదని, శనిఆవేశానికి లోనై చనిపోవడం మంచిది కాదని సమస్యలని ఎదుర్కొని నిలవాలని తన ఆవేదన ఆట పాట ద్వారా పిల్లలని ఆలోచింప చేశారు. ఈ కార్యక్రమం లో, హెచ్ఎం. రవీందర్ రెడ్డి,టీచర్స్ మంజుల,సీనయ్య, హరీష్, సైదమ్మ, తదితరులు ,పాల్గొన్నారు.



## పేరువంచ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కొండపల్లి వాసు పోటీకి రంగం సిద్ధం

**కల్లూరు నవంబర్ 27(జనం సాక్షి)**



డిసెంబర్ 17వ తారీఖున జరగనున్న మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల పోరుకల్లూరు మండలం, పేరువంచ గ్రామ పంచాయతీలో రాజకీయం రసవత్తరంగా మారింది.సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఖమ్మం జిల్లా ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ కొండపల్లి వాసు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగనున్నారు. ఇప్పటికే ఆయన అను చరులు కార్యాచరణ ప్రారంభించారు. మొదటి నుండి రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కావడంతో పార్టీలకు అతీతంగా గ్రామస్థులు కొండపల్లి వాసు కు మద్దతుగా నిలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయంటూ గ్రామస్థులు చర్చించుకుంటు న్నారు. దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాతసర్ధార్ జలగం వెంగళ రావు తో కొండపల్లి జోగారావు రాజ కీయ ప్రస్థానం ప్రారంభించారు. చివరి వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ జలగం కుటుంబానికి వీర విధేయులుగా రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చారు. పేరువంచ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కొండపల్లి జోగారావు రెండు దశ బ్దాల కాలంగా పని చేశారు. అనంతరం ఆయన కుమారులు కొండపల్లి రాధ కృష్ణ, కొండపల్లి వాసు లు జలగం వెంగళ రావు తరువాత ఆయన కుమారులు జలగం ప్రసాదరావు, జలగం వెంకటరావు వెంట నడిచారు. అనంతరం జలగం వెంకటరావు తో పాటు ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరుణంలో ఆనాడుటి ఆర్ ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 2013 సం.లో తన అనుచరుడు మట్టెల రమేష్, తరువాత వాసు మాతృమూర్తి కొండపల్లి ఇందిరమ్మ 2014 సం లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల పోరులో నిలిచి కాంగ్రెస్, తెరాస అభ్యర్థులపై గెలుపొందారు. 2019సం లో కొండపల్లి వాసు కూడా ఆనాటి తెరాస, కాంగ్రెస్ అభ్యర్థుల పై స్వతంత్ర అభ్యర్థిగా ఎంపీటీసీగా విజయం సాధించారు. 2023 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్టా రాఘమయి గెలుపుకు కృషి చేశారు.



## నేడు నామినేషన్ వేసిన రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు

**భద్రాచలం నవంబర్ 27 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచల పుణ్యక్షేత్రం భద్రాచలంలో పంచాయతీ ఎన్నికల బరిలో రెండు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ నెలకొన్నది.. కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి పూనేం కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి మానే రామకృష్ణ గురువారం నామినేషన్ వేశారు. వీరిరువురి మధ్య ప్రధాన పోటీ ఉంటుందని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూనం కృష్ణకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మానే రామకృష్ణకు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నామినేషన్ కేంద్రాల పరిశీలన..

**బూర్గంపహాడ్ నవంబర్ 27 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో నామినేషన్ రిసీవింగ్ కేంద్రాలను పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఎన్నికల జిల్లా సహాయ అధికారి (ఎంపీడీవో) జమలారెడ్డి లు వేర్వేరుగా సందర్శించారు. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, సారపాక కేంద్రాలను డీఎస్పీ పరిశీలించగా ఎన్నికల అధికారి ఇరవెండితో పాటు బూర్గంపహాడ్, మోరంపల్లిబంజర్ తదితర కేంద్రాలను సందర్శించి నామినేషన్ కోసం వచ్చిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు భద్రతా చర్యలు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో బాలయ్య, ఎస్సై మేడా ప్రసాద్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

# జి ఎల్ ఎస్ - జేఏసీ మహిళా విభాగం చైర్మన్ గా బానోత్ గంగా బాయి



**టేకులపల్లి, నవంబర్ 27(జనంసాక్షి):** గిరిజన లంబాడీ సంఘాల - జేఏసీ (జి ఎల్ ఎస్ - జేఏసీ) మహిళా విభాగం చైర్మన్ గా బానోత్ గంగా బాయిని ఎన్నుకున్నారు. అదేవిధంగా రవి రాథోడ్ ని అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ గురువారం నియామకపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకోసం,జాతి మనుగడ కోసం, మహనీయులు చేసిన పోరాటాల స్ఫూర్తితో, గిరిజన లంబాడీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన, చట్టాల పరిరక్షణే లక్ష్యంగా స్వేచ్ఛా, సమానత్వం, సమన్యాయం అనే నినాదంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి (%+ూా- జీూజ%) ఏర్పడిందని తెలియజేస్తూ, గిరిజన లంబాడీలపై జరుగుతున్న దాడులను, అసమానతలను తొలగించుటకు గొప్ప ఆశయంతో ఏర్పడ్డ గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి (%+ూా- జీూజ%) లో ఆత్మ విశ్వాసంతో క్రమశిక్షణ కలిగి సిద్ధాంతాలకు, సమిష్టి నిర్ణయాలకు కట్టుబడి పోరాట పటిమ కలిగిన నాయకురాలిగా, జాతి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిజెపి నాయకులు, విద్యావేత్త, సంఘ సంస్కర్త అయినటువంటి బోడ పునియా నాయక్ సతీమణి గంగా బాయి టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పాఠశాల గ్రావిటి ప్రీమియర్ స్కూల్ డైరెక్టర్ గాను, అనేక సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బిజెపి పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు.

# ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



కల్లూరు నవంబర్ 27( జనం సాక్షి) -కల్లూరు మండలం-యజ్ఞ నారాయణపురం గ్రామంలో తల్లపు రెడ్డివెంకటరామిరెడ్డి దంపతులు ఇందిరమ్మ పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం జరిగింది. ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని వెంకటరామిరెడ్డి దంపతులకు శు భాకాంక్షలుతెలిపారు. పేద ప్రజల సొంతింటి కలలను సాకారం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు గృహాలు మంజూరు చేసి ఐదు లక్షల రూపాయలు నిధులు సకాలంలో నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఎకౌంట్లో జమ చేయడం అభినందనీయమని డాక్టర్ దయానంద్ పేర్కొన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లా మంత్రుల సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. వివిధ రకాల సంక్షేమ పథకాలు పొందిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటూ మండలంలో డిసెంబర్లో 17వ తేదీన మూడవ విడతలో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతు ఇందిరమ్మ ఇల్లు అందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు లకు ప్రత్యేక ధన్యవాదములుతెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహం లబ్ధిదారులు గృహప్రవేశం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ను శాలువాతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, వై కంటి శ్రీనివాసరావు వర్ధ బోయిన పుల్లారావు, పాములపాటి మురళి ఇందిరమ్మ కమిటీ సభ్యులు పలువురులబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనపల్లి లో ఘనంగా శ్రీ శ్రీ బాలా బాపూ దేవాలయం 14వ వార్షికోత్సవం



**టేకులపల్లి,నవంబర్ 27(జనంసాక్షి):** మండలంలోని గొల్లపల్లి ఉమ్మడి పంచాయతీలోని మంగ్యతండా, సాయమ్మ చెరువు సమీపంలో స్వయంభూగా వెలసిన శ్రీ శ్రీ బాలా బాపూ దేవాలయం 14వ వార్షికోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. మేళా, తాళాలు, డప్పు వైద్యాలతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భోగ్, బండారో, నైవేద్య కార్యక్రమాలు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ వాంకుడోత్ హతీరామ్ పార్వతి నాయక్, కుటుంబ సభ్యులు నిఖిల్ పవార్, జంకిలాల్ నాయక్ కార్యక్రమానికి బూడియా బాబా, సాదువులు సక్రం సాదూ ,రాజు సాదు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల కోరికలు తీర్చే బాలా బాపూ బంజారా సమాజానికి ఆపన్న హస్తంలా ఉంటారని పెద్దలు పేర్కొన్నారు.తరువాత మహా అన్నదానం కార్యక్రమాన్ని హతీరామ్ నాయక్ కుటుంబ సభ్యులు ప్రారంభించారు. పాండురంగాపురం మాజీ సర్పంచ్ అన్నదానానికి కావాల్సిన సామాగ్రిని అందజేశారు.భక్తులు, బంధువులు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి, టి.జి.టి.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ,కేటీపీఎస్ డి.ఇ బానోత్ హరిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ సాములు నాయక్, జేఏసీ నాయకులు బోడ లాలు నాయక్, రమేష్ నాయక్, ప్రసాద్ నాయక్, వెంకట్ నాయక్, పిఆర్టీయు జిల్లా నాయకులు తేజావత్ రవీందర్, వాంకుడోత్ రమేష్ బాబు, బి. శంకర్, గుగులోతు మోతిలాల్,బోడ పుణ్య నాయక్, తండా నాయకులు రత్న నాయక్, జంకిలాల్ నాయక్, పూల్సింగ్ నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ సందడి

## ○ తొలిరోజు సర్పంచ్ స్థానానికి 9, వార్డు స్థానానికి 10 నామినేషన్లు దాఖలు

**బూర్గంపహాడ్ నవంబర్ 27 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. గురువారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. మండలంలో మొత్తం 8 నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయగా 18 పంచాయతీలకు సంబంధించి తొలిరోజు 9 మంది సర్పంచ్ స్థానాలకు, 10 మంది వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా సహాయ ఎన్నికల అధికారి (ఎంపీడీవో) జమలారెడ్డి తెలిపారు. బూర్గంపహాడ్ నుంచి ముగ్గురు, ముసలిమడుగు నుంచి ఒకరు, లక్ష్మీపురం నుంచి ఇద్దరు, సారపాక నుంచి ఇద్దరు, కోయగూడెం నుంచి ఒకరు చొప్పున సర్పంచ్ స్థానాలకు, సారపాకలో తొమ్మిది, సొంపల్లి ఒకటి వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారన్నారు.

# పద్మశాలి లకు మంత్రి క్షమాపణలు చెప్పాలి

## టేకులపల్లి పద్మశాలి సంఘం డిమాండ్

**టేకులపల్లి,నవంబర్ 27(జనంసాక్షి):** పద్మశాలి ముద్దుబిడ్డ పున్నం కైలాస్ ను అవమానించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పద్మశాలి కులానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం పద్మశాలి సంఘం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందకట్ల స్వామి ఇచ్చిన పిలుపుమేరకు టేకులపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన పద్మశాలి సంఘం అత్యవసర సమావేశంలో సంఘం బాధ్యులు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన పున్నం కైలాస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడానికి వెళ్లగా, నీకు ఎలా జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చారని అవమానించడమే కాకుండా తనను, తన కుటుంబాన్ని దూషించడం కుల వివక్షత పై మంత్రి అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. పున్నం కైలాష్ పై ముఖ్యమంత్రికి లేఖ వ్రాయడం యావత్ పద్మశాలి కులస్తులను అవమానించినట్లేనిఅన్నారు. రాష్ట్రంలో ఒక జిల్లా అధ్యక్ష పదవి పద్మశాలి కులస్తుడికిస్తే మంత్రి తన అక్కసును ఇలా వెళ్లగట్టడం సరికాదన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లేఖను వెనకకు తీసుకోవడమే కాకుండా యావత్ పద్మశాలి కులస్తులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ,ఉపాధ్యక్షు లు సింగం చినరాజేశ్వరరావు,వాసాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు,సహాయ కార్యదర్శి దూసా సత్యనారాయణ, ట్రెజరర్ గొట్టుముక్కల రామస్వామి,ప్రచార కార్యదర్శి చంద్రం, కందకట్ల సదానందం, ఎనగందుల రామకృష్ణ, ఆడెపు గురుమూర్తి ,లోకనాథం, వెల్దండి రామకృష్ణ, ఆడెపు చినగరుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్, ఉపన్యాస పోటీలు

**టేకులపల్లి,నవంబర్ 27(జనంసాక్షి):** ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈ ఎల్ టి ఏ) ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలు, ఎడ్యుక్వెస్ట్ టాక్(ఉపన్యాస) పోటీలను స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి లో గురువారం నిర్వహించారు.టేకులపల్లి మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల ఇంగ్లీషు ఉపాధ్యా యులు విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. టేకులపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ సీల్డ్ కవర్ లోని ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు.ఇంగ్లీషు ఒలింపియాడ్ రాత పరీక్షలలో మొదటి స్థానం సీనియర్లో ఎం.తేజశ్వి, ఎస్ హర్షిత ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి నుంచి, ద్వితీయ స్థానంలో వి.హర్షిత జడ్పీహెచ్ఎస్ సులానగర్ గెలుపొందారు. జూనియర్లో ఉన్నత పాఠశాల టేకులపల్లి నుంచి ఎం.డి. జునేద్ మొదటి స్థానం,కె.షణ్ముఖి,రెండవ స్థానం గెలుపొందారు. ఎడ్యుక్వెస్ట్ ఉపన్యాస పోటీలలో సీనియర్స్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి నుండి ఎస్. డి. ఆయేషా మొదటి స్థానం, జెడ్ పి హెచ్ ఎస్ ముత్యాలంపాడు నుండి రేణు శ్రీ ద్వితీయ స్థానంలో నిలిచారు. జూనియర్స్ లో మొదటి స్థానం ఉన్నత పాఠశాల టేకులపల్లి నుండి షణ్ముఖి మొదటి స్థానం, ఉన్నత పాఠశాల బేతంపూడి నుండి నేహా రెండవ స్థానాన్ని సాధించారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ ప్రశంసా పత్రాల ను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఈ ఎల్ టి ఏ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మండల కన్వీనర్ సైదులు,రవీందర్,సీతా రాములు, ప్రశాంతి, సుజాత, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ కుదిరితే టిడిపి బిజెపి జనసేన బలపరిచిన అభ్యర్థి బరిలోకి




**చంద్రుగొండ, నవంబర్ 28( జనంసాక్షి):** చంద్రుగొండ మండల కేంద్రంలో పంచాయతీ ఎన్నికల వేడి రంజుగా మారింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి పోటీగా జనసేన బిజెపి టిడిపి బలపరిచిన అభ్యర్థిని రంగంలోకి దింపేందుకు కసరత్తులు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం. మండల కేంద్రంలో కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థికి పోటీగా నిలవాలంటే కచ్చితంగా ఓటు బ్యాంకు కలిగినటువంటి టీడీపీకి తోడు బిజెపి జనసేన బలపరిసే అభ్యర్థి పోటీలో ఉంటే కాంగ్రెస్ కు బలమైన అభ్యర్థిగా ఉండే అవకాశం ఉందని పోటీ రసవత్తరంగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే అభ్యర్థితో మంతనాలు జరుగుతున్నట్లు సమాచారం. పనిలో పనిగా బిఆర్ఎస్ అభ్యర్థిగా ఆ వ్యక్తిని నిలబెట్టాలని చూస్తుండగా అవసరమైతే ఆ అభ్యర్థి ఇండపెండెంట్గా పోటీ చేస్తే బీఆర్ఎస్ మద్దతు పలుకుతుందని ఆ నోటా ఈ నోట వినపడుతున్న సమాచారం.

ఏది ఏమైనా చంద్రుగొండ మండలంలో అందరి దృష్టి చంద్రుగొండ మండల కేంద్రంపై ఉందంటే ఇక్కడ జరుగుతున్న రాజకీయ ఎత్తు గడలతోపాటు దీర్ఘకాలంగా పనిచేస్తున్న రాజకీయ నాయకుల ఆలోచనలు ఎన్నికలను మరింత రసవత్తరంగా మార్చేందుకు దోహదపడుతున్నాయి.

ఇప్పటికే ఆ కోణంలో ప్రజల నుండి అందుతున్న సమాచారం ప్రకారం గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ప్రజలతో మమే కమై అవసరాలను తీర్చే వారిని ఎన్నుకుంటామని పార్టీలతో పనిలేదని చెప్తున్నారు. ఆ దిశగా ఎవరైతే ప్రజలను మెప్పించి ఒప్పిస్తారో వారికే ఓట్లు పడతాయి అనేది సారాంశం.



## పంచాయితీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయండి

### ఎమ్మెల్యే జారె

**చంద్రుగొండ, నవంబర్ 28 (జనంసాక్షి):** పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. గురువారం చంద్రుగొండ మండల పరిధిలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో చంద్రుగొండ మండల ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశంలో ఆయన పాల్గొని దిశా నిర్దేశం చేశారు. డిసెంబర్లో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో మండలంలో క్లీన్ స్వీపే లక్ష్యంగా పని చేయాలన్నారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలను రానున్న రోజుల్లో చేపట్టనున్న సంక్షేమ పథకాల అమలును తెలియజేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి మరింతగా జరుగుతుందనే విషయాన్ని వారికి తెలియజేసి గెలిపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన కిలారు మనోహర్

**చింతకాని , నవంబర్ 27 (జనంసాక్షి)** చింతకాని మండల కేంద్రంలోని సర్పంచ్ స్థానానికి మొదటి నామినేషన్ దాఖలు చేసిన కిలారు మనోహర్ బాబు. గురువారం నుంచి మొదలైన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ లో భాగంగా నామినేషన్ దాఖలు చేసిన కిలారు మనోహర్. కిలారు మనోహర్ ఇంటి నుంచి పెద్ద ఎత్తున మండల కేంద్రంలో ప్రధాన వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో మొదటి నామినేషన్ సెట్ ను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కిలారు జగన్మోహనరావు, మాజీ సర్పంచ్ కిలారు సరోజిని, మాజీ ఎంపీటీసీ సభ్యుడు



రాంబాబు, బాబూరావు, ఆడెపు శ్యామ్, కోలా నాగేశ్వరావు, రహమతుల్లా, ఖాజా, షంషుద్దీన్, జహీర్, రామకృష్ణ, నాగరాజు, పెద్ద సంఖ్యలో మనోహర్ బాబు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొదటి రోజు 44 నామినేషన్‌లు

**కనగల్, నవంబర్ 27 (జనంసాక్షి)** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు సర్పంచ్ పదవులకు 44 నామినేషన్లు, 7 వార్డు సభ్యులకు నామినేషన్ వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి, ఎంపీడీవో ఏ .వేద రక్షిత తెలిపారు. గ్రామపంచాయతీల వారిగా వివరాలను వెల్లడిస్తూ కనగల్ సర్పంచ్ పదవికి 1, వార్డ్ పదవికి 1, తుర్కపల్లి సర్పంచ్ పదవికి 2, ఎం గౌరారం సర్పంచ్ పదవికి 1, కురంపల్లి సర్పంచ్ పదవికి 1, వార్డు పదవికి 1 రేగట్టే సర్పంచి పదవి 2 బుడమర్లపల్లి సర్పంచ్ పదవి 3, పగిడిమర్రి సర్పంచ్ పదవికి3,ఏమి రెడ్డిగూడెం 1, పర్వతగిరి సర్పంచ్ పదవికి 3, దొరేపల్లి సర్పంచి పదవికి 3, లింగాలగూడెం 2, చర్లగౌరారం 2, వార్డు పదవికి 1, ఇస్లాం నగర్ 1, తేల కంటి గూడెం 1, బాబాసాహెబ్ గూడెం 2, వార్డు పదవికి 1, చిన్న మాదారం 2, వార్డు పదవి 1, ఎస్ లింగోటం సర్పంచ్ పదవికి 4, వార్డు పదవికి 1, ఇరుగంటి పల్లి 1, వార్డు పదవికి 1, జంగమయ్య గూడెం సర్పంచ్ పదవికి 3, జి ఎడవెల్లి సర్పంచ్ పదవికి 1, నామినేషన్ దాఖలు అయినట్టు వివరించారు.

## 4 పంచాయతీలకు నాలుగు కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ

### ఎంపీడీవో అశోక్

**చంద్రుగొండ,నవంబర్ 28 (జనంసాక్షి):** డిసెంబర్ నెలలో జరగనున్న పంచాయతీ ఎన్నికలకు గాను మండలంలోని 14 పంచాయతీలకు నాలుగు కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ జరగనుందని సహాయ జిల్లా ఎన్నికల




అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బయ్యారపు అశోక్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ఈనెల 30 నుండి డిసెంబర్ 2 వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. చంద్రుగొండ బెండల పాడు గ్రామ పంచాయతీలకు గాను చంద్రుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రావికంపాడు పోకలగూడెం వెంకటాయ తండా పంచాయతీలకు గాను రావికంపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గానుగుపాడు మంగయ్య బంజర రేపల్లెవాడ తుంగారం తిప్పనపల్లి పంచాయతీలకు గాను గానుగపాడు పంచాయతీ కార్యాలయంలో దామరచర్ల సీతాయ్య గూడెం మద్దుకూరు గుర్రం గూడెం గ్రామపంచాయతీలో దామరచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ ఉంటుందని తెలిపారు.

## నామినేషన్ సెంటర్లు సందర్శించిన సిఐ ఎస్ఐ..

**దమ్మపేట నవంబర్ 27 (జనంసాక్షి):** రాబోవు స్థానిక ఎన్నికల దృష్ట్యా దమ్మపేట మండల పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయబడిన 10 సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్




సెంటర్లను అశ్వరావుపేట సిఐ,దమ్మపేట ఎస్ఐ కలిసి వాటన్నిటినీ సందర్శించినారు,నామినేషన్ సంబంధించిన బందోబస్తు ఏర్పాటు గురించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.కావున మండల పరిధిలో స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున అందరూ కూడా ఎన్నికల నియమావళిని పాటించాలని తెలిపారు.

## ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి ఇరువై వేలు హార్దిక సహాయం

**చింతకాని , నవంబర్ 27 (జనంసాక్షి)** చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం కారు అదుపు తప్పి కాల్వను ఢీ కొట్టాగా తండ్రి కొడుకులు మృతి చెందారు. ఈ ఘటనలో మరో నలుగురుకి తీవ్ర గాయాలయ్యాయి కుటుంబ సభ్యులంతా దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది ఖమ్మం చెరువు బజార్ కు చెందిన సట్టు వేణు (38) అయ్యప్ప మాల ధరించాడు ఈ సందర్భంగా ఆయన భార్య శోభారాణి వారి ఇద్దరి కుమారులు త్రివిక్రమ్,మహేష్ (9) బంధువులతో కలిపి శుక్రవారం ఉదయం కారులో ఏపీలోని వేలాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వెళ్లారు దర్శనం అనంతరం పెనుగంచిప్రోలు వెళ్లి శ్రీ తిరుపతమ్మ తల్లిని దర్శించుకొని తిరిగి



బయలుదేరారు ఈ క్రమాన వీరి కారు మతికేపల్లి క్రాస్ రోడ్ వద్దకు రాగానే అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వడ్డాను వేగంగా ఢీ కొట్టింది ఈ ఘటనలో కారు నడుపుతున్న వేణు తో పాటు మిగతా ఐదుగురికి తీవ్ర గాయాలుయ్యి దీంతో ఖమ్మంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించే లోగా అప్పటికే వేణు మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు అలాగే ఆయన చిన్న కుమారుడు మహేష్ పరిస్థితి విషయంగా ఉండడంతో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు ఇదే ఘటనలో శోభారాణి, త్రివిక్రమ్, దీపిక, సమత తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు ప్రమాదంలో తండ్రి కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుయ్యారు. వారి కుటుంబానికి ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకులు యలగొండ స్వామి గారు 20,000 హార్దిక సాయం చేశారు వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ సంఘటనలో మానవీయత, సహాయం మరియు సామాజిక బాధ్యత ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టమైంది. ఆకస్మిక ఘటనలో తల్లీ%-%పిల్లలు, తండ్రి%-%కొడుకు ప్రాణాలను కోల్పోయిన కష్ట సమయాల్లో ఒకరు మరొకరికి అందించే ఆదరణ ఒక వెలుగులాంటి ఆశగా నిలుస్తోంది.